ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 5 సంపుటి : 01 - సంచిక 176 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 28- 9 - 2024 వెల - 2
Digital Edition



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు:
85200 10739, 85200 23866
జె.లక్ష్మికాంత రెడ్డి, చైర్మన్

# రూ,5 కోట్ల స్థలం హాంఫట్!

- కబ్జాకు గురైన కామన్ సైట్ ఇదే..
- పంచాయతీ కామన్ సైట్ కబ్జా
- కోర్టు తీర్పు ఇచ్చినా నో పెన్సింగ్
- పీజీఆర్ఎస్‌లో కూటమి ఫిర్యాదు
- నేటికి పట్టించుకోని అధికారులు

2లో



**రాజమహేంద్రవరం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబరు 27** : ఇంట్లో దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడన్నది సామెత..ఆ సామెతకు నిలువెత్తు నిదర్శనంగా కొంత మంది అధికారుల తీరు ఉంది. అయినా పట్టించుకునేవారే లే రు.. గతంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్ర మిస్తే అధికారులు అడ్డుకునేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారుల తీరులోనూ మార్పువచ్చింది. కబ్జాదారులకు అధికారులే సహక రించి..ఎంతో కొంత స్థలం తీసుకునే కొత్త విధానానికి ఆజ్యం పోశారు.

రాజమహేంద్రవరం రూరల్‌లో జరి గే సంఘట న లేఅందుకు నిదర్శనం. దీంతో కబ్జా దారులు ఇష్టాను సారం రెచ్చిపోయి ప్ర భుత్వ భూము ల ఆక్రమణలకూ దిగారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరం..




## ముంపు బాధితులకు పవన్ కళ్యాణ్ భరోసా..



**విజయవాడ సెప్టెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్):** విజయవాడ 38వ డివిజన్ కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతానికి చెందిన నసీమా అనే యువతి ఇటీవల వచ్చిన భారీ వరదల వల్ల తమ ప్రాంతంలో 300 ఇళ్లు నీట మునిగిపోయాయనీ, తీవ్రంగా నష్టపోయామనీ ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కివినతిపత్రం అందించారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం దగ్గర తమ బాధలు తెలుపుకొనేందుకు వచ్చిన నసీమా, ఇతర బాధితుల గురించి తెలుసుకొని వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఆమెతోపాటు ఆ ప్రాంతానికి చెందిన నగీనా, విజయ, భవాని, సుధారాణి తదితరులు తామెలా నష్టపోయిందీ వివరిస్తూ, 38వ డివిజన్ కార్పొరేటర్ మాత్రం కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతం వరదల వల్ల ప్రభావితం కాలేదని అధికారులను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి స్పందించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు తక్షణమే వివరాలు పంపించి నసీమా, నగీనా, ఇతర మహిళలు తెలిపిన సమస్యపై తగిన చర్యలు తీసుకొనేలా చూడాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# మరోమారు మోసం చేసేందుకే జగన్ తిరుపతి పర్యటన

- నాస్తికులు, అన్యమతస్థులను టీటీడీ చైర్మన్లుగా నియమించి అపవిత్రం చేసిన జగన్
- జగన్ సుంకులమ్మ కొరడా ( సెలకాల) లతో కొట్టుకున్నా చేసిన పాపం పోదు
- కల్లూరు శ్రీవీరభద్రస్వామికి బైరెడ్డి సోదరులు ప్రత్యేక పూజలు

నంద్యాల సెప్టెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్): 2లో



## వైసీపీ హయాంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

టీడీపీ ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థలకు రూ.12,400 కోట్లు ఖర్చు జగన్ రెడ్డి ప్రభుత్వం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు టీడీపీ నేత రెడ్డెప్పగారి శ్రీనివాస్‌రెడ్డి

**అమరావతి, సెప్టెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్):** గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి నీటి పారుదల వ్యవస్థల్ని నాశనం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే నీటి పారుదల ప్రాజెక్టులను అభివృద్ధి దిశగా నడిపిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థలకు రూ.12,400 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు.గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ చేతకాక కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులను తన ఆధీనంలోకి తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ఉందని వ్యాఖ్యలు చేశారు. హంద్రీ–నీవాకు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.4,182 కోట్లు ఖర్చు చేశారని..

2లో

# దివ్యాంగులతో ఆటలా!?

**దివ్యాంగులతో అధి కారు లు సదరంగం ఆడు తు న్నారు. ఎంతో కష్టపడి ఆసుపత్రికి వచ్చినా వారికి కనీస సౌకర్యాలు కానరాక తీవ్ర ఇక్కట్లకు గురవుతు న్నారు.**



**రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు ( రిపబ్లిక్ న్యూస్)** : దివ్యాంగులతో అధి కారు లు సదరంగం ఆడు తు న్నారు. ఎంతో కష్టపడి ఆసుపత్రికి వచ్చినా వారికి కనీస సౌకర్యాలు కానరాక తీవ్ర ఇక్కట్లకు గురవుతు న్నారు.ఈ చిత్రాలే అందు కు నిదర్శనం. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ప్రతి గురువారం సదరం శిబిరం నిర్వహిస్తు న్నారు. శాశ్వత అంగవైకల్యానికి రూ.15 వేలు పింఛను అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యం లో ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో దివ్యాంగులు తరలివస్తున్నారు.అయితే అందుకు తగినట్లు ఏర్పా ట్లు మాత్రం చేయ డంలేదు. ఈ వారం కూడా దివ్యాంగులు భారీగా తరలిరావడంతో జీజీహెచ్ ఆవరణ అంతా నిండిపోయింది. సాధారణ ఓపీ నమోదు కేంద్రంలోని మహిళా విభాగం కిటకిటలాడింది. దరఖాస్తులను పరిశీలించి ఆయా విభాగాలకు పంపే ప్రక్రియలో తీవ్ర జాప్యం జరగడంతో సంబంధిత విభాగాల వైద్యులు అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా కనీస చర్యలు తీసుకోక పోవడం, అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంలో వచ్చే గురువారమైనా తగిన జాగ్రత్తలు తీసుకుంటారా లేదా అనేది చూడాలి.

## తెలంగాణ పూల జాతర వచ్చేసింది..!

తెలంగాణ పూల జాతరకువేళైంది..తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఈ యేడు వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు

5లో



# జగన్ తీరు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది



**అమరావతి( రిపబ్లిక్ న్యూస్):** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తీరు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇవాళ(శుక్రవారం) సీఎం చంద్రబాబు సచివాలయంలోని మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ... ఎవరైనా సరే తిరుమల సంప్రదాయాలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు చెప్పారు.

హిందూ సంఘాల ఆందోళనలతో పోలీస్ యాక్ట్ పెట్టారని అన్నారు. సాకులు అడ్డు పెట్టుకుని జగన్ తిరుమలకు వెళ్లడం లేదని అన్నారు. తిరుమలకు వెళ్లవద్దని జగన్‌ను ఎవరూ ఆపలేదని చెప్పారు. తిరుమల హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రమని తెలిపారు. పుణ్య క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

గతంలో నియమాలు ఉల్లంఘించి జగన్ తిరుమలకు వెళ్లారని గుర్తుచేశారు. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయని అన్నారు. దేవుడి వద్దకు వెళ్లే ఎవరైనా ఆ ఆచారాలను పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ చెప్పలేదన్నారు. ర్యాలీలు, జనసమీకరణలు చేయవద్దని మాత్రమే చెప్పామని సీఎం చంద్రబాబు అన్నారు.

జగన్ తిరుమలకు వెళ్లవద్దని ఎవరైనా నోటీసులు ఇచ్చారా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో పోలీసు యాక్ట్ 30 అమల్లో ఉందని తెలిపారు. తిరుమలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**తిరుమలలో నియమాలు, ఆచారాలు పాటించాలి** 'వేరే మతానికి చెందిన వారైతే సంప్రదాయాలను పాటించాలి. ర్యాలీలు వద్దని మాత్రమే చెప్పాం వెళ్లవద్దని చెప్పలేదు. తిరుమలలో జరిగిన అంశాల మూలంగా భక్తులు ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు. ఎవరైనా నీకు నోటీసులు ఇచ్చారా ఇస్తే చూపండి. ప్రజా జీవితంలో ఉన్న మనం కొన్ని సంప్రదాయాలు పాటించాలి.

2లో

## డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ!



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగతనం జరగడం కలకలం రేపింది. ఆయన విదేశీ పర్యటనలో ఉన్న క్రమంలో దొంగలు ఆయన ఇంటికి కన్నం వేశారు. చోరీ చేసిన దొంగలను పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పశ్చిమ్‌బెంగాల్ లోని ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.

వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. తాము దొంగలమని ఒప్పుకున్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో దొంగతనం చేసినట్లు తెలిపారు అని ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ చెప్పారు. నిందితులు బిహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నామని బెంగాల్ పోలీసులు తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

**అసలు భద్రత ఉందా?..**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. కుటుంబ సభ్యులు కూడా ఆయనతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే సరైన సమయంగా భావించిన దొంగలు.

2లో

## వైసీపీ హయాంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

జగన్ రెడ్డి ప్రభుత్వం హంద్రీ – నీవాకు కేవలం రూ.515 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.

వైసీపీ ప్రభుత్వంలో నీటి పారుదల వ్యవస్థకు జీవోలు విడుదల చేయడమే తప్ప వాటిని పూర్తి చేసింది లేదన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు 75 శాతం పూర్తి చేస్తే మిగిలిన 25 శాతం పూర్తి చేయడానికి జగన్ రెడ్డి వాయిదాలు వేస్తూ కాలం వెల్లబుచ్చారన్నారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే రాష్ట్ర ప్రజలకు నీటి కొరత ఉండేది కాదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కేంద్రాన్ని ఒప్పించి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేస్తే జగన్ రెడ్డి దానిని కూడా సర్వనాశనం చేశారని విమర్శించారు. జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే డయాఫ్రం వాల్ మళ్లీ సున్నా నుంచి మొదలుపెట్టే పరిస్తితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరుతో రివర్స్ టెండరింగ్ చేసి నిధులు దోచుకున్నారని ఆరోపించారు.

జగన్ నిర్లక్ష్యం వల్లే అన్నమయ్య డ్యాం గేటు కోట్టుకుపోయిందన్నారు. కనీసం ప్రాణాలు కోల్పోయినవారికి నష్ట పరిహారం కూడా అందించని నీచుడు జగన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండి కూడా నష్టపోయిన కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించారని గుర్తుచేశారు. విజయవాడలో విపత్తు సమయంలో నిద్రాహారాలు మానేసి ప్రజల శ్రేయస్సు కోరుకున్న వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. నీటి ప్రాజెక్టుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ!

. వారి ఇంటికి కన్నం వేసి బంగారం, వెండి ఆభరణాలతో పాటు పెద్ద ఎత్తున నగదును కాజేశారు. ఇదిలా ఉంటే ఈ దొంగతనంపై తెలంగాణ పోలీసులు ఎలాంటి ప్రకటన చేయకపోవడం చర్చనీయాంశమైంది. ఒకే డిప్యూటీ సీఎం పదవిలో ఉన్న వ్యక్తి ఇంట్లోనే చోరీ జరిగిందంటే సాధారణ వ్యక్తులకు అసలు భద్రత ఉందా? అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అమెరికా నుంచి భట్టి ట్వీట్..

అమెరికాలోని లాస్ వేగాస్ లో జరిగిన మైన్ ఎక్స్ పో –2024 ను సందర్శించి మైనింగ్ రంగంలో ప్రపంచ స్థాయి సాంకేతికత కు పేరుగాంచిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో భేటీ అయినట్లు భట్టి విక్రమార్క ట్వీట్ చేశారు. తెలంగాణలో ఖనిజ పరిశ్రమాభివృద్ధికి దోహదపడేలా అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయాలని అమెరికా కంపెనీలను ఆహ్వానించినట్లు చెప్పారు. సింగరేణికి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ రంగంలో సహాయ సహకారాలు కోరుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉన్న పలు అంశాలను వారికి వివరించినట్లు తెలిపారు.

## ఏలేరు ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద..



**కాకినాడ:** ఏలేరు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాలో రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు ప్రాజెక్టుకు పెద్దఎత్తున వరదనీరు చేరుతోంది. భారీ వానలకు జలాశయానికి గంటగంటకు వరద ఉధృతి పెరుగుతోందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.భాస్కరరావు తెలిపారు. వర్షాలకు ప్రస్తుతం ఏలేరుకు 5వేల క్యూసెక్కులు వదరనీరు వస్తుండగా.. జలాశయం రెండు గేట్లు ఎత్తి దిగువకు 5,350క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. భారీగా దిగువకు నీటిని విడుదల చేయడంతో కిర్లంపూడి మండలం వేలంక గ్రామం ఎస్సీ కాలనీ ముంపునకు గురైంది. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. మరింతగా వర్షాలు కురిస్తే ఇటీవల నెలకొన్న పరిస్థితులు పునరావృతం అవుతాయనే ఆందోళనలో స్థానిక ప్రజలు ఉన్నారు. వరదనీరు ఇళ్లల్లోకి చేరడంతో వేలంక ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

## అసలే అరకొర.. ఆపై లీకులు

**పార్వతీపురం ప్రధాన రహదారిలో పైప్‌లైన్ లీకవుతున్న దృశ్యం**

**తాగునీటి సరఫరాతో పాటు పైప్‌లైన్ల లీకుల సమస్య జటిలం**

**కలుషిత నీటితో ప్రజలకు తప్పని అవస్థలు**

**తరచూ రోగాలతో సతమతం**

**ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విన్నపం**

పార్వతీపురం టౌన్, సెప్టెంబరు 27రిపబ్లిక్ న్యూస్ : జిల్లా కేంద్రంలో తాగునీటి సరఫరాతో పాటు లీకుల సమస్య తీవ్రమైంది. ఎప్పుడో 60 ఏళ్ల కిందట వేసిన పైప్‌లైన్లు నేడు పూర్తిగా పాడయ్యాయి. దీంతో 30 వార్డుల్లో ప్రజలకు అరకొరగానే తాగునీరు సరఫరా అవుతోంది. మరోవైపు పైప్‌లైన్ లీకుల కారణంగా కలుషిత నీరే వారు తాగాల్సి వస్తోంది. వాస్తవంగా పదేళ్లకిందట వరకు కనీసం రోజు తప్పించి రోజు తాగునీటి సరఫరా అయ్యేది. అయితే గత ఐదేళ్లుగా మూడు నుంచి నాలుగు రోజుల కొకసారే కొళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోంది. మరోవైపు ప్రధాన పైప్‌లైన్‌కు ఎక్కడ లీకుల కారణంగా నీరు వృథాగా పోతోంది. ఇదే సమయంలో నీరు కలుషితమవుతున్నా సంబంధిత అ?ధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై జిల్లాకేంద్రవాసులు మండిపడుతున్నారు.

**ఇదీ పరిస్థితి..**

జిల్లా కేంద్రం రోజురోజుకూ విస్తరిస్తోంది. పట్టణ జనాభా పెరుగుతున్నారు. అయితే అందుకు తగ్గట్టుగా తాగునీటి సరఫరా జరగడం లేదు. వాస్తవంగా జిల్లా కేంద్రానికి సుమారు 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాగావళి నది వద్ద హెడ్ వాటర్ వర్క్స్ నుంచి ప్రజలకు తాగునీటి సరఫరా అవుతుంది. అయితే కాలం చెల్లించిన పైప్‌లైన్‌ను మార్చకపోవడంతో ఇక్కట్లు తప్పడం లేదు. అన్ని కాలాల్లోనూ రెండు, మూడు రోజులకొకసారే తాగునీరు సరఫరా అవుతుండగా.. దీనికి పైప్‌లైన్ లీకుల సమస్య కూడా తోడైంది.



## రూ.5 కోట్ల స్థలం హాంఫట్!

అయినా కబ్జాలకు అంతే లేకుండాపోయింది. ఒక పక్క ధవళేశ్వరం మరో పక్క హుకుంపేటలో కబ్జాల పర్వం యథేచ్ఛగా సాగు తోంది. కబ్జాదారులకు అధికారులు సహకరించడంతో కొన్ని భూముల వ్యవహారాలు దశాబ్దకాలం దాటినా బయటపడలేదంటే ఎలా పావులు కదిపారో అర్థం చేసుకోవచ్చు.

**1333 గజాల స్థలం ఆక్రమణ..**

రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ పరిధి రామకృష్ణ నగర్, ఎఫ్‌సీఐ కాలనీ ప్రాంతంలో వేసిన ఎల్‌పి నంబరు 624/85 లేఅ వుట్‌కు సంబంధించి సామాజిక స్థలం (కామన్‌సైట్) సుమారు 1333 గజాలు హుకుంపేట పంచాయతీలో పనిచేస్తున్న వారితో పాటు పంచాయతీ రాజ్ శాఖలో పనిచేస్తున్న ఆరుగురు ఏకంగా రిజిస్టరు చేయించుకున్నారు. ఈ విషయం బయటకు రావడంతో అప్పటి డీఎల్‌పీవో కోట్నీస్‌బాబు విచారణకు ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు సంబంధిత స్థలం పంచాయతీకి సంబంధించిందంటూ నివేదిక సమర్పించారు. ఫోర్జరీ డాక్యుమెంట్లపై అమ్మిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపై కూడా క్రిమినల్ కేసులు బనాయించాలంటూ డీఎల్‌పీవో ఆదేశాలు జారీ చేశారు. ఆ తరువాత స్థలం కొనుగోలుదారులు 2010లో హైకోర్టును ఆశ్రయించారు. విచారణల అనంతరం జనవరి 2011లో ఈ స్థలం పంచాయతీకి చెందిన సామాజిక స్థలం అని కోర్టుతీర్పునిచ్చింది. అటుపై పంచాయతీ అధికారులు ఆ స్థలం గురించి పట్టించుకోలేదు. పంచాయతీ కార్యదర్శిగా విధులు చేపట్టి ఇటీవల పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ ఎస్.వెంకట సూర్యనారాయణ తదితరులు ఇంటి నిర్మాణం కోసం ప్లాన్ అప్రూవల్ ఇచ్చేశారు.. అప్పటి డీఎల్‌పీవోగా విదులు నిర్వహిస్తున్న కేపీ చంద్రశేఖర్ గాని సంబంధిత అధికారులు గాని ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కోర్టు ఆర్డరు అనుకూలంగా ఉన్నా కోట్లాది రూపాయల విలువ చేసే స్థలానికి పెన్సింగ్ కూడా వేయలేక పోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తు తం అక్కడ గజం విలువ సుమారు రూ.40 వేలు పైనే ఉంది.అంటే ఈ లెక్కన స్థలం విలువ రూ. 5.32 కోట్లు ఉంటుంది. ఇదే విషయమై ఇటీవల పీజీఆర్ఎస్‌లో కూటమి నాయకులు మత్సేటి ప్రసాద్, ముద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ తదితరులు ఫిర్యాదు చేసారు. రూరల్ మండలం పరిధి పిడింగొయ్యి పంచాయతీలో సుమారు 70 అధికారిక లేఅవుట్లు ఉండగా 6వ లేఅవుట్లలో సామాజిక స్థలం కబ్జాకు గురైనట్టు తెలుస్తుంది.మరి కొన్ని చోట్ల పంచాయతీ అధికారుల సహకారంతో ఏకంగా ఇళ్ళ నిర్మాణాలే చేపట్టారు. ఇటువంటివి క్షేత్రస్థాయిలో చాలానే ఉంటాయి.

**పెన్సింగ్ వేయమని ఆదేశించిన డీపీవో..**

హుకుంపేట ఎఫ్‌సీఐ కాలనీ ప్రాంతంలో కబ్జాకు గురైన స్థలానికి పెన్సింగ్ వేయాలంటూ అప్పటి డీపీవో రాం బాబు గ్రామ కార్యదర్శి వెంకట్రావును ఈ నెల మొదటి వారంలో ఆదేశించారు. కోర్టు ఆర్డరు అనుకూలంగా ఉన్నా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారంటూ నిలదీశారు. అయినా ఇప్పటికీ పెన్సింగ్ వేయకుండా వదిలేశారు.

## మరోమారు మోసం చేసేందుకే జగన్ తిరుపతి పర్యటన

శుక్రవారం నంద్యాల జిల్లా ఓల్డ్ కల్లూరు శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డును కల్తీ చేసి, ఆలయ పవిత్రతను దెబ్బతీసి, వెంకన్న భక్తుల ఆగ్రహానికి గురైన జగన్, ఆయన గ్యాంగ్ మళ్ళీ సమస్యను పక్కతోవపట్టించేందుకే రెండు రోజుల తిరుమల పర్యటన జగన్ చేస్తున్నాడని విమర్శించారు. రాయలసీమలోని గ్రామాల్లో ఎవరైనా తప్పుచేస్తే చేసిన తప్పుకు గ్రామ ప్రజల సమక్షంలో సుంకులమ్మ కొరడా ( సెలకాల ) తో గ్రామ రచ్చబండ వద్ద కొట్టుకునే సంప్రదాయం అని, వై ఎస్ జగన్ కూడా సుంకులమ్మ కోరాడతో బట్టలు ఇప్పి కొట్టుకున్నా తిరుమలలో చేసిన పాపం పోదని బైరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే వై ఎస్ ఆర్ కడప జిల్లా పేరును తొలగించి మొదటి నుంచి ఉన్న కడప జిల్లాగానే కొనసాగించేలా ఆదేశించాలని బైరెడ్డి విజ్ఞప్తి చేశారు.

తిరుమల వెంకన్న లడ్డును కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీసి, హిందూ సాంప్రదాయాలను పాడుచేసినందుకు నిరసనగా శ్రీ వీరభద్రస్వామి ఆలయ శుద్ధి, పచ్చతాప దీక్ష పూజలు చేశామని బైరెడ్డి వివరించారు. వై ఎస్ జగన్ తో పాటు ఆయన అన్యమతస్థులు, నాస్తికుల గ్యాంగ్ తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో పవిత్రమైన లడ్డు కల్తీ చేసిన ఘోర తప్పిదాన్ని మళ్ళీ జరుగకుండా ఉండేలా ప్రతి ఆలయంలో పచ్చాతప పూజలు చేయాలని బైరెడ్డి పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు లక్ష్మిరెడ్డి, వేముల శ్రీధర్, బీజేపీ నాయకులు నాగరాజు, తదితరులు పచ్చాతాప పూజల్లో పాల్గొన్నారు.

## జగన్ తీరు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది

దేవుని ఆచారాలు సంప్రదాయాలు కన్న వ్యక్తి గొప్పవారు కాదు. కలియుగ వైకుతం తిరుమల హిందువులకు అతి పెద్ద పుణ్యక్షేత్రం. ప్రతి ఒక్కరూ తిరుమల వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. అక్కడకు వెళ్లినప్పుడు నియమాలు, ఆచారాలను, ఆగమ శాస్త్రాలను పాటించాలి” అని సీఎం చంద్రబాబు తెలిపారు.

“నేను తిరుమల వెళ్తాను.. ఇంతకు ముందు వెళ్లాను అంటే ఇప్పుడు కూడా చట్టాన్ని అతిక్రమిస్తారా...? లా అబైడింగ్ సిటిజన్స్ ఎవరైనా గౌరవంగా సంతకం చేసి వెళ్తారు. మతాన్ని గౌరవించడం అంటే ఒక ఆలయంలో ఉన్న సంప్రదాయాన్ని గౌరవించడం. నువ్వు బైబిల్‌ను చదువుతున్న అంటున్నావ్.. ప్రజలు అందరూ ఆలోచించాలి. నేను హిందువుగా పూజ చేస్తా. ఇతర మతాలను సామరస్యంతో చూస్తా. బైబిల్‌ను నాలుగు గోడల మధ్య కాకుండా.. బయటకు వచ్చిచదువు. పాబ్లో ఎస్కోబార్ ఎలా ప్రవర్తించారో.. జగన్ ప్రవర్తన అలాగే ఉంది” అని సీఎం చంద్రబాబు విమర్శించారు.

“ఎన్‌డీడీబీ రిపోర్టు వచ్చింది. అది మేము ఇచ్చింది కాదు. ఇది జరిగింది గనుక ఈ నెల 23న శాంతి హోమం చేశారు. టీటీడీ ఈవో చెప్పలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ హయాంలో నాసిరకం నెయ్యి వచ్చిందని చెప్పా. అప్పట్లో నియమాలు ఎందుకు మార్చారు. తిరుమలలో రూమ్‌లు, భోజనం, ప్రసాదాలు బాలేదని భక్తులు ఫిర్యాదులు, ఆందోళనలు చేయలేదా. ఇక్కడే కాదు ఏపీలోని అన్ని దేవాలయాల్లో ఇలా జరిగింది. రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలను ప్రక్షాళన మేము అధికారంలోకి వచ్చాక చేస్తున్నాం. అనంతపూర్‌లో ఈశ్వర్ రెడ్డి నేనే రథాన్ని తగలబెట్టను అని చెబుతున్నారు. మీరు ఇలా చేస్తుంటే మేము సైలెంట్‌గా ఉండాలా. భక్తుల మనోభావాలను దెబ్బతీసే అధికారం మీకు ఎవ్వరూ ఇచ్చారు. మీకు సంతకం పెట్టడం ఇష్టం లేదు..అందుకే వెళ్లలేదు. ఎవరి మతానికి చెందిన దేవాలయాల్లో ఆ మతం వారినే నియమిస్తామని చెబితే దానికి పెడర్థాలు తీసి దళితులను దేవలయాల్లోకి రానివ్వరా అని మాట్లాడుతున్నారు” అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

“పంది మాంసం, బంగారం, నెయ్యి రాగి అంటాడు దాన్ని కనీసం ఎందుకు ఖండించడం లేదు జగన్ సమాధానం చెప్పాలి. సెక్యులర్ దేశంలో మతసామరస్యాన్ని కాపాడాలి... తిరుమలలో డిక్లరేషన్ ఉంది దాన్ని పాటించాలి. గతంలో ముఖ్యమంత్రిగా జగన్ ఉన్నప్పుడు చట్టవ్యతిరేక కార్యక్రమం చేసి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు. దేవాలయంలో సంప్రదాయాలు పాటించాలి. వేంకటేశ్వర స్వామిని వ్యాపారం, పైరవీలు కోసం మీరు వాడుకున్నారు. లడ్డూకు వాడే నెయ్యిను మైసూర్, గుజరాత్‌కు టెస్టింగ్‌కు ఎందుకు పంపలేదు. గతంలో ఎందుకు పరిశీలించలేదో చెప్పాలి. మీరు బైబిల్ చదువు కుంటాను అన్నారు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వమని అడిగాం. తెలిసిన వారు ఎవ్వరూ వచ్చినా డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. బీజేపీ ఎందుకు సపోర్ట్ చేస్తుంది అని అడుగుతున్నారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులకు ఇచ్చిన నోటీసును జగన్‌కు ఇచ్చినట్టు చెబుతున్నారు. వేంకటేశ్వరస్వామికి అపచారం చేసిన మాట్లాడకూడదా. ఎందుకు ఇన్ని సంవత్సరాల తర్వాత ఇది సమస్యగా మారింది. ఒక సెక్యులర్ దేశంలో ఇలాంటి సమస్య వచ్చింది. నువ్వు వేసిన ఈవో నిన్ను ఎలా డిక్లరేషన్ అడుగుతారు. నీకోసం చట్టాన్ని ఎలా మారుస్తాం. నేను ప్రజల తరపున మాట్లాడుతున్నా. నేను చెప్పేది సమాజహితం కోసం. తప్పు చేసి పదే పదే ఎదురుదాడి చేయడం దారుణం. సిట్ వేశాం సిట్ విచారణ చేస్తుంది. ఈ విషయంలో మేధావులతో మీటింగ్ పెడుతున్నాం” అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ప్రజాక్షేమమే పాలకుల పరమావధి

ఏ కాలంలోనైనా ప్రజలు పాలకుడిని బట్టే ఉంటారని మన ప్రాచీన రాజనీతి బోధిస్తున్నది. అందుకే పెద్దలు “యథా రాజా తథా ప్రజాః” అన్నారు. అంటే పాలకుడు ధర్మబద్ధంగా ఉంటే ప్రజలు కూడా ధార్మికంగా నడుచుకుంటారు. పాలకుడు అవినీతికి పాల్పడితే ప్రజలు కూడా వెధవ ఆలోచనలు చేస్తుంటారు. ప్రజలు ఎప్పుడూ పాలకుడిని గమనిస్తూనే ఉంటారు. అందుకే బాధ్యత కలిగిన పాలకుడు పాలు తాగుతున్న పిల్లి తనని ఎవరూ గమనించడం లేదనుకున్నట్లు ఉండకూడదన్నది పెద్దల మాటలోని ఆంతర్యం. అంతేకాదు కోట్లాది ప్రజల బాగోగులను పట్టించుకోవడానికి భగవంతుడే పాలకుడిలో ప్రవేశించి అధికార స్థానంలో ఉన్నట్లుగా పద్ధతి గల పాలకుడు భావిస్తూ ఉండాలి. భారతీయ ధర్మశాస్త్రాలు “నా విష్ణుః పృథివీ పతిః” అని చెప్పడంలోని ఉద్దేశం అదే. కోటానుకోట్ల ప్రజల సంక్షేమాన్ని గురించి ఆలోచించి వాళ్ళని ఆదుకునే శక్తి, బుద్ధి, అవకాశం, అధికారం అందరికీ అంత తేలిగ్గా లభించవు. లభించిందంటే, ఆ వ్యక్తిలో దైవాంశ ఉంటే తప్ప అది జరగదు. అది తెలియక తమోగుణం పేట్రేగి స్వార్థంతో రాక్షసాంశను ప్రదర్శించిన పాలకుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సంపదను ఆస్తులను కాపాడకపోగా వాటిని దిగమింగటానికి ప్రయత్నిస్తాడు. అది చాలా దురదృష్టం.ప్రాచీన భారతీయ ధర్మ శాస్త్రాల్లోని ఆలోచన, తత్వం తెలిసి వాటి మీద అపారమైన భక్తి ప్రపత్తులు, విశ్వాసం కలిగిన వాళ్లు భగవంతుడు కల్పించిన అధికార రూప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చరిత్ర పురుషులుగా మిగిలిపోతారు. శ్రీకృష్ణదేవరాయల లాంటి వారిని ఇన్ని శతాబ్దాలు గడిచినా నేటికీ ప్రజలు మర్చిపోకుండా ఆయన పేరుతో ఉత్సవాలు జరుపుకోవడంలో ప్రధాన కారణం ఆయన తన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవడమే. అలాకాకుండా అంది వచ్చిన అవకాశాన్ని దురహంకార, దుర్నీతులతో దుర్వినియోగం చేసుకున్నవాళ్లు నియంతలుగా, నికృష్టులుగా వర్తమాన, భావితరాల ఛీత్కారాలతో కాలగర్భంలో కలిసిపోతారు. అందుకే ఏ పాలకుడైనా ఏ కాలంలోనైనా అవలంబించవలసిన విధానం మొదటిదే. నాటి రాచరికపు వ్యవస్థలో ఉన్న రాజులు గానీ, నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న పాలకులు గాని ఎల్లవేళలా ప్రజా సంక్షేమాన్ని గురించి ఆలోచిస్తూ అభివృద్ధే పరమావధిగా ప్రజాభిప్రాయాన్ని మన్నించాలి తప్ప, అధికార మదంతో కళ్ళు కనిపించకుండా, ధృతరాష్ట్రుడిలా సంతాన వ్యామోహంలో పడి అన్ని అనర్థాలకు కారకులు కాకూడదు. నిస్వార్థంతో నిజాయితీగా ఉండి నిండు మనసుతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే దేవుళ్ళని నమ్మినవాళ్లని భావితరాలు ఎప్పటికీ మర్చిపోవు.

“యేన కే నాపి కార్యేణ సతాం హి లోక స్యారాధనం వ్రతం” అని భవభూతి ఉత్తర రామ చరిత్రలో రాముడి నోట పలికిస్తాడు. సత్పురుషులైన వారు ఏదైనా ఒక మంచి పని చేసి ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని దాని అర్థం. నాటి రాచరికపు వ్యవస్థలోనే ప్రజాస్వామ్య విలువలని అంతగా గుర్తించాడు రాముడు. అందుకే అందరూ రామరాజ్యం కావాలని కోరుకుంటారు. రాముడు లాంటి ధర్మ స్వరూపుడైన పాలకుడు ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా ఆదరింపబడతాడు. అందుకు కారణం వాల్మీకి చెప్పినట్లు రాముడు బుద్ధిమంతుడు, మృదుభాషి, పూర్వభాషి, మితభాషి, స్మితభాషి, ప్రసన్నవదనుడు, ప్రియంవదుడు, పరాక్రమశాలి, నిరహంకారి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి లక్షణాలున్న పాలకుడు లభిస్తే ప్రజలు ఎంత అదృష్టవంతులో కదా!

అలాగే పాలకుడు అవసరమని భావించినప్పుడు ప్రజాప్రయోజనాల దృష్ట్యా కఠినుడుగా వ్యవహరించాలి. కవి చౌడప్ప తన నీతి శతకంలో “అధికారము మెత్తనైనా, అధికారి మెత్తనైనా ప్రజలు అసహ్యించుకుంటారు” అని చెబుతాడు. అలాగే పాలకుడు, చట్టాలు కఠినంగా వ్యవహరించకపోతే పాలన కట్టు తప్పి దేశంలో అరాచకం తాండవిస్తుందని హెచ్చరిస్తాడు చాణక్యుడు. కాబట్టి మంచి వ్యవస్థలో పాలకుడు ప్రధాన పాత్రధారి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భగవంతుడే పాలకుడి రూపంలో ఉంటాడు. ఇది ముమ్మాటికీ నిజం.

తల్లి, తండ్రి, గురువుల శిక్షణతో చిన్నతనం నుంచే మంచి ఆలోచన విధానంతో ఎదిగిన మనిషి సమాజంలో ఒక భాగంగా మారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సమాజానికి అతీతంగా మనిషి బతకలేడు. సమాజంలో తానూ ఒక భాగస్వామి కాబట్టి ఎదుటివారి మనోభావాలను గౌరవిస్తూ ప్రాధాన్యతలను గుర్తించి ప్రేమ, శాంతి, కరుణ లాంటి సద్భావాలతో కూడిన ఒక హృదయంతో మనిషిని మనిషిగా గుర్తించాలి. కుల, మత, ప్రాంతాల కతీతంగా ఆప్యాయతానురాగాలను అందిస్తూ.. అందుకుంటూ సహజీవనం చేసిననాడు అంతకంటే సంతోషం, సౌఖ్యం మనిషికి మరొకటి ఉండదు. సంకుచిత భావాలతో ధిక్కార ధోరణి నవలంబించి సామాజిక స్థాయికి ఆర్థిక అసమానతలు, కుల, మత ప్రాంతాలను కొలమానంగా పరిగణించిన నాడు ఆత్మాభిమానం దెబ్బతిని ఎదుటి వర్గం ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ప్రజలలో పరస్పర ప్రేమానురాగాలు, విశాల దృక్పథంతో పరిఢవిల్లిన నాడు శాంతి సామరస్యాలు సమాజంలో బలంగా నెలకొని కట్టు తప్పకుండా ఉంటాయి. విశేషమేమంటే సృష్టిలో ఏ జంతువూ కేవలం వినోదం కోసం




సాటి జంతువును హింసించదు. ఆకలితో మాత్రమే ఆ పని చేస్తుంది. కడుపు నిండి కూడా మనిషి మాత్రమే ఎదుటి మనిషిని మానసికంగా, శారీరకంగా రకరకాల ఆలోచనలతో, అసమానతలతో హింసించి వినోదిస్తుంటాడు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక సమాజంలో కూడా కొందరు పాశవిక ప్రవృత్తి కలిగి, ఆటవిక న్యాయాన్ని అవలంబించి సమాజంలో అశాంతికి, అల్లర్లకు కారణమవుతున్నారు. సమాజం పట్ల సరైన అవగాహన కలిగి మానవత్వంతో ఎదుటి మనిషిని గౌరవించిన నాడు ఏ సమస్యా ఉత్పన్నం కాదు. ప్రజాస్వామ్యరథం గాడి తప్పుతున్న వేళ తిరిగి దాన్ని సరైన బాటలో నడిపించేలా ప్రజల్ని, ప్రభుత్వాధినేతల్ని, కార్యనిర్వాహక సంస్థల్ని జాగృతం చేసి, కార్యోన్ముఖుల్ని చేయడంలో ప్రసార సాధనాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పార్టీలకతీతంగా, నిష్పాక్షికంగా అక్షరాలు పత్రికల్లో కీలకపాత్ర వహించేలా పత్రికాధిపతులు, సంపాదకులు వ్యవహరించాలి. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు, పాలకులకు కనువిప్పు కలిగేలా ఉండాలి తప్ప, తాత్కాలిక స్వప్రయోజనాల కోసం శాశ్వత విలువలకు తిలోదకాలు ఇచ్చి, సంకుచిత ధోరణితో రాజకీయ పార్టీల మైకంలో పడి ఉన్నట్లయితే, వాటి విశ్వసనీయత కోల్పోవడమే కాక ప్రజాస్వామ్యం కూడా ప్రమాదంలో చిక్కుకుంటుంది. చివరికి పాలనావ్యవస్థలో దేశంలో అరాచకశక్తులు పెరిగి సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలో అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడి అందరికీ అనర్థకారకమవుతుంది. అన్ని రంగాల్లో విలువలు అన్న పదానికే తావు లేకుండా పోతుంది. కనుక దేశం, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా విలువలతో కూడిన సమాజాన్ని చూడాలనుకునే పత్రికలు లేదా ప్రసార సాధనాలు నిజాయితీతో, నిబద్ధతతో వ్యవహరించి తమ బాధ్యతను గుర్తించి ప్రజాస్వామ్యాన్ని పది కాలాలపాటు కాపాడటానికి ప్రయత్నించాలి. ఇలాంటి శుభపరిణామం దేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో రావడానికి ఎంతో దూరంలో లేదని ఆశిద్దాం.

# సిబ్బంది లేక ఇబ్బందులు

## రిపబ్లిక్ దినపత్రిక కథనానికి స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్.



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ :

సిబ్బంది లేక ఇబ్బందులు అంటూ రిపబ్లిక్ దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందించిన నంద్యాల పురపాలక సంఘం చైర్పర్సన్ షేక్ మాబునిష. పురపాలక సంఘంలోని రెవెన్యూ కార్యాలయం ఉన్నతాధికారి సిబ్బంది అవినీతి ఆరోపణలు, కేసుల ఎదుర్కొని సస్పెండ్ కావడంతో ఖాళీలు ఏర్పడ్డాయని, వారి స్థానంలో సంబంధిత అధికారులు నియమించడానికి తక్షణమే కమిషనర్ తో చర్చించి ఉన్నఫలంగా ఇద్దరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా నియమించాలని కమిషనర్ నిరంజన్ రెడ్డికి సూచించడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరగా రెవెన్యూ అధికారిని కూడా నియమిస్తామని శుక్రవారం పట్టణంలోని పురపాలక సంఘం చైర్ పర్సన్ కార్యాలయంలో రిపబ్లిక్ దినపత్రిక ప్రతినిధికి ఈ సందర్భంగా తెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు ఇకముందు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ముమ్ముందు జాగ్రత్తగా తగిన చర్యలు తీసుకువలని ఆ విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి.

## జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్. ::

జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ టూరిజం అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యాసరచన, వకృత్వ క్విజ్ పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని వీటన్నింటినీ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని టూరిజం అధికారులను సూచించారు. జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, ప్రఖ్యాతిగాంచిన గుహ సంపదలు ఉన్నాయని వాటన్నింటినీ ప్రోత్సహించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించుకోవాలని జేసి సూచించారు. పర్యాటక రంగం ద్వారానే ప్రపంచంలోని అన్ని దేశాలు శాంతి మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందాయన్నారు. అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు లభ్యమవుతున్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. పర్యాటక రంగం వల్ల ఆదాయం వనరులు సమకూరి దేశ వృద్ధిరేటు పెరుగుతోందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో జిల్లాలోని ప్రధాన దేవాలయాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, కట్టడాలు తదితర అంశాలలో వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రముఖ పర్యటక ప్రదేశాలను ఏడు టూరిజం సర్క్యూట్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఒకటవ సర్క్యూటివ్ గా నవనందులు, రెండవ సర్క్యూటివ్ గా మహానంది, పచ్చర్ల, సర్వనర్సింహస్వామి ఆలయం, మూడవ సర్క్యూటివ్ గా ఓంకారం, వైయస్సార్ స్మృతి వనం, బైర్లూటి, నాల్గవ సర్క్యూటివ్ గా అహోబిలం నవ నర్సింహులు, ఐదవ సర్క్యూటివ్ గా యాగంటి, నవాబ్ బంగ్లా, బెలూమ్ గుహలు, ఆరవ సర్క్యూటివ్ గా నందవరం, కొత్తూరు సుబ్బరాయుడు, ఏడవ సర్క్యూటివ్ బిలస్వర్గం గుహలు, వాల్మీకి గుహలు, ఆర్ఎస్ రంగాపురం దేవస్థానంలుగా అభివృద్ధి చేసేందుకు



ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సంగమేశ్వరం, శ్రీశైలం వద్ద ఐకానిక్ టూరిస్ట్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అనంతరం స్వదేశీ దర్శన్ 2.0 ఛాలెంజ్ డెస్టినేషన్ జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రధానం చేశారు.



## రాష్ట్ర మంత్రి కె.అచ్చం నాయుడు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు వినతుల స్వీకరణ.



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::

రాష్ట్ర వ్యవసాయం శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లు శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వినతులు స్వీకరించారు.

ఐదేళ్ల వైసీపీ నిరంకుశ పాలనలో ఇబ్బందులు పడిన బాధితులు పెద్ద సంఖ్యలో మంగళగిరిలోని కేంద్ర కార్యాలయం జరిగిన ప్రజా దర్బార్ కు వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని వినతులను రాష్ట్ర వ్యవసాయం శాఖ మంత్రి కె. అచ్చంనాయుడు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు అందించారు.

వైసీపీ అక్రమ కేసులు, భూ దందాలు, భూ ఆక్రమణలు వంటి ఎన్నో సమస్యలతో ప్రజలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు ఇస్తున్నారని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబందిత శాఖల అధికారులను మంత్రి, ఎంపీ ఆదేశించారు.

## మూడవవిడత ప్రతిష్టాత్మకంగా "మొబైల్ రికవరీ మేళా"



నంద్యాల క్రైం, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మల సత్రం వద్దగల జిల్లా ఎస్పీ కార్యాలయంలో మూడో విడత మొబైల్ రికవరీ మేళ శుక్రవారం నిర్వహించడం జరిగింది. 1066 రికవరీ చేసిన సెల్ ఫోన్ల వాటి విలువ సుమారు 2,43,10,400 అని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో మొదటి మొబైల్ రికవరీ మేళాలో 847 సెల్ ఫోన్లు వాటి విలువ 1,52,98,029/- రూపాయలు, రెండవ మొబైల్ కవర్ మేళాలో 510 సెల్ ఫోన్లు వాటి విలువ 86,57,000/- రూపాయలు నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 2426 మొబైల్ లను రికవరీ చేయడం జరిగినది. మొత్తం వాటి విలువ 4,82,65,429/- రూపాయలు ఉన్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మొబైల్ లను వివిధ రాష్ట్ర లనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి మరియు నంద్యాల జిల్లాలో వివిద ప్రాంతాల నుండి 1066 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి బాదితులకు అప్పగించడమైనది.వీటి విలువ సుమారు 2,43,10,400/- రూపాయలు ఉంది. జిల్లాలోనే అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 1066 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు.నంద్యాల జిల్లా పోలీసులు ముందు రోజే ఫోన్ల ను అందజేసేందుకు బాధితులకు సమాచారం అందించి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంకు పిలిపించి బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ మరియు వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం , బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగినది. మొబైల్ ఫోన్ లతో పాటు ప్రజల ఆస్తిని కాపాడాల్సిన భాద్యత పోలీసులపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న భాదితులు ఇచ్చిన వివరాలను బట్టి 1066 ఫోన్లు రికవరీ చేశామన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీ అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టు కున్నా వ్యక్తి ముందుగా 9121101107 అనే నంబర్ వాట్స్ యాప్ కు హాయ్ అని మెసేజ్ చేసినట్లైతే ఒక లింక్ ని మీరు రిసీవ్ చేసుకుంటారు. ఈ లింక్ ను క్లిక్ చేసి ఈ క్రింది వివరాలను మీ పేరు, మీ జిల్లా , మీ పోలీస్ స్టేషన్ పరిధి , మీ మొబైల్ పోగొట్టుకున్న స్థలము , మీ మొబైలు కు సంబంధించిన ఐఎంఈఐ -1, ఐఎంఈఐ -2 వివరాలు మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న మొబైలు నంబర్, మొబైలు పోయినప్పుడు సదరు మొబైల్ నందు మీరు వాడినా మొబైల్ నెంబర్ కాంటాక్ట్ వివరాలు సబ్మిట్ చేయాలి. అలాగే ప్రతి ఒక్క మొబైల్ వినియోగదారు సిఈఐఆర్ పోర్టల్ గురించి విడిగా తెలుసుకొని దానిలో కూడా ఫిర్యాదు చేసినచో పోలీస్ వారు మీ మొబైలును మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.







## జిల్లా స్థాయి క్విజ్, డ్రాయింగ్ ,షార్ట్ ఫిలిం కాంపిటేషన్ నందు గురురాజా విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ.



నంద్యాల ప్రతినిధి, 27 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ ::

పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక డిపార్ట్మెంట్ నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల నందు వి. సాత్విక, ఎస్ .అమూల్య , సి.పల్లవి ప్రథమ స్థానం డ్రాయింగ్ నందు ఏ. మదన్ మోహన్ ప్రథమ స్థానం షార్ట్ ఫిలిం కాంపిటీషన్లో పి. సరయు రెడ్డి, ప్రథమ స్థానం వకృత్వం జి. సాయి వర్షిని తృతీయ స్థానం సాధించారు. విజేతలకు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, నంద్యాల డిస్టిక్ టూరిజం ఆఫీసర్ సత్యనారాయణ, మేనేజర్ లక్ష్మీనారాయణ విజేతలకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ ప్రవేశించిన ప్రతి విభాగంలో అత్యధిక బహుమతులు మా విద్యార్థుల సాధించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను విద్యార్థుల విజయాలకు చక్కని శిక్షను అందించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు .



## సిపి నగర్ లో మూడు రోజులుగా వెలుగని లైట్లు.

వెలుగోడు సెప్టెంబర్ 27 ప్రభ న్యూస్

వెలుగోడు పట్టణ సి పి నగర్ కాలనీలో గత మూడు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. వీధి దీపాలు సరిచేయి కార్మికులకు విష యము అడగగా విద్యుత్ శాఖ సిబ్బంది స్తం భాలకు రాంగ్ కనెక్షన్ కనెక్షన్ ఇవ్వడం వలన బోర్డు కాలిపోయి వీధి దీపాలు వెలగడం లేదన్నారు.ఇప్పటికైనా సంబంధిత. విద్యుత్ అధికారులు వీధి దీపాలు వెలిగేలా విద్యుత్ కనెక్షన్లను సరిచేయాలని కోరుచున్నారు.

# బాలికలను చదువుపించండి

## ప్రత్యేక ప్రతిభావంతుల హక్కుల గురించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్




నంద్యాల సెప్టెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్):

నంద్యాల స్థానిక నందమూరి నగర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ల్యాంప్) సహకారంతో దళిత సంక్షేమ సంఘం సొసైటీ డైరెక్టర్ ఎస్ శామ్యూల్ ఏర్పాటుచేసిన బాలికలను చదువుకించండి ం ప్రత్యేక ప్రతిభావంతుల హక్కుల గురించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకుల ఎన్ఎండి ఫయాజ్ , ఎంఈఓ బ్రహ్మం , దిశా సిఐ సురేష్ బాబు , ఉర్దూ స్కూల్స్ ఇన్స్పెక్టర్ అస్మద్దీన్ , సిడబ్ల్యుసి సభ్యులు వెంకటరమణయ్య , హెచ్ఎం హుస్సేన్ పీరా , ల్యాంప్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుబ్బాయమ్మ ,దళిత సంక్షేమ సంఘం నంద్యాల అధ్యక్షులు సానుమల సామేలు పాల్గొనడం జరిగింది

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మనదేశంలో దివ్యాంగులు ఎక్కువగానే ఉన్నారు వారికి ప్రభుత్వం అన్ని సౌకార్యాలు కల్పిస్తుందన్నారు . ప్రతి ఒక్క దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . వారికి ప్రత్యేక రక్షణ చట్టాలు ప్రత్యేక పథకాలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు .

ఉర్దూ డిఐ ఎస్.అస్మద్ధీన్ మాట్లాడుతు ప్రతి పిల్లని బడికి పంపాలని, దివ్యాంగులైనా పిల్లల్ని నిర్లక్ష్యము చేయకూడదు అని సందేశం ఇచ్చారు. రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుబ్బాయమ్మ మాట్లాడుతు దివ్యాంగులకు వున్న చట్టాలు హక్కులు 21 రకాల అంగ వైకల్యం మరియు లాంప్ వారు అందిస్తున్న విద్యా ఆరోగ్య ఐజిపి గురించి వివరించారు. ఎంఈఓ బ్రహ్మం మట్లాడుతూ ప్రతి మండలం లో బావిత సెంటర్లు వున్నాయని వాటిని దివ్యాంగులైన పిల్లలు ఉపయోగించి వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసే బద్యత తల్లి తండ్రులది అన్నారు. అనంతరం ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముద్రించిన ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపములు తో కూడిన విభిన్న ప్రతిభవంతులు హక్కులు , వారి అవసరాలు గురించి నాయకుల చేతుల మీదుగా దివ్యాంగ బాధిత అవసరాలలో వున్న బాలల సమగ్ర అభివృద్ధి కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గ రాముడు , మరాటి సూరి , ఉమా కాంతయ్య , బాలల సంరక్షణ అధికారి సింగారయ్య , స్టార్ సొసైటీ కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు , రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ, రాపిడ్ సంస్థ బర్నబాస్ , ప్రజలు పాల్గొన్నారు

## ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం..

పెందుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):: తిరుమల లడ్డు అప విత్రతపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా విశాఖ నగరం 98 వ వార్డు జనసేన అధ్యక్షులు మజ్జి సూరిబాబు ఆధ్వర్యంలో జనసైనికులు దీక్ష చేపట్టారు. ఈ కార్య క్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా రమేశ్ బాబు మాట్లాడుతూ తిరుపతి "లడ్డు" అపవిత్రత మీద పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మద్దతు లభిస్తోందని వెల్లడిం చారు. తప్పు చేసిన వారిని శిక్షించమని సర్వమత సామరస్యాన్ని కాపాడమని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్నఅవాకులు చవా కులను ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. అన్ని మతాలను గౌరవించుకుంటూ ముం దుకు సాగాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వం సంక ల్పమని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే



కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు, బంటు సురేష్, రాపర్తి కిషోర్, సేనాపతి సోమశేఖర్, వీర మహిళ. ఎన్ అప్పలరాజు, ఎన్డీఏ కూట మి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రాల నేపంతో వ్యక్తిని హత్య

## వివరాలు వెల్లడించిన తొర్రుర్ సీఐ జగదీష్

మహబూబాద్ జిల్లా సెప్టెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్):

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య రామయ్య, వయసు 60, చిన్నముప్పారం అనే వ్యక్తిని మంత్రాలు చేశాడనే అనుమానంతో ఈరోజు ఉదయం సుమారు 6:30 లకు అదే గ్రామానికి చెందిన మల్లం రాజు వెంకటనర్సులు, వయసు 45, చిన్నముప్పారం, ముత్యాలమ్మ గుడి వద్ద మంచం కాలు తో తలపైన కొట్టి చంపినాడని అతని కొడుకు మల్లం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి విచారించి మల్లం రాజు అనే వ్యక్తి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.



## రాష్ట్రస్థాయి పోటీలలో ఆళ్లగడ్డ విద్యార్థుల ప్రతిభ...




నెల్లూరులో ఈనెల 22న జరిగిన 10వ రాష్ట్రస్థాయి లెవెల్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీలలో ఆళ్లగడ్డ పాఠశాల విద్యార్థులు ప్రసన్న కుమార్,అఖిలేశ్వర రెడ్డి, ఖాజా హుస్సేన్ విజయం సాధించారు. ఈ సందర్భంగా పాల్గొన్నందుకు విద్య సంస్థల అధినేత వెంకటేశ్వర్లు, వివేక్ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు విద్యార్థులను.. వారి విజయానికి కృషి చేసిన పిఈటి శివ పాపయ్యను అభినందించారు.










# సమతుల్య ఆహారాన్ని సేవించండి.



### జాతీయ ఆహార మాసోత్సవాలలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::** మాతా శిశు సంరక్షణ కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ్ అభియాన్ మాసోత్సవాలు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జాతీయ పోషణ్ మాసోత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజువారి ఆహారంలో సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు శారీరక, మానసిక ఎదుగుదల కొరకు మంచి పౌష్టిక ఆహారాన్ని సేవించాలన్నారు. సమాజంలో గౌరవించబడాలంటే ఐదు 'వ' కారాల తో కూడిన ప్రవర్తన ఉండాలని కలెక్టర్ సూచించారు. వస్త్రేనా వపుషా వాచా విద్య యా వినయైన చ వ కారైహి పంచ బి ర్యుక్తః న రో భవతి పండితః అనగా ఒక వ్యక్తి వస్త్రధారణ ఇతరులకు ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు, సానుకూల ఆలోచనలు, అర్థవంతంగా నేర్చుకున్న విద్య, వినయ విధేయతలతో కూడిన సత్ప్రవర్తన కలిగి ఉండి మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చక్కటి ఆరోగ్యం కలిగి వుండి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, పోషకాహార లోపాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పోషకాహార స్టాళ్లను సందర్శించి వివిధ రకాలైన చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పోషకాహారాలతో కూడిన పదార్థాలు తీసుకోవడం వల్ల రక్త నివారణ, దృఢత్వం కలిగి ఉంటారని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్ష

### -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఆత్మకూరు సబ్ డివిజన్ కు సంబంధించి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు.
హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసులను సమీక్ష చేశారు. ఈ మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిసిటి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు సూచించారు. హత్య కేసుల, పోక్సో కేసులు, కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని ,అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి. రానున్న పండుగలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని మరియు సబ్ డివిజన్ పరిధిలో జరిగే నేరాలు రోడ్డు ప్రమాదాలు నేరాలు వాటిపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి ఉంచాలని తద్వారా నేర నియంత్రణ జరుగుతుందని పలు సూచనలు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు



సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్ డి పిఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఎన్ డి పిఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను, యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్, మోహన్ రెడ్డి, విజయభాస్కర్, ఆదినారాయణ, ప్రియతమ్ రెడ్డి, ఆత్మకూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తిచేయండి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణయా.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాల్లో 231 టాయిలెట్లు, 425 త్రాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం 1.55 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని... నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లతో సమావేశం నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఒక్కో అంగన్వాడీ కేంద్రంలో టాయిలెట్ నిర్మాణానికి 36 వేల రూపాయల చొప్పున 231 టాయిలెట్లకు 83.16 లక్షలు, మంచినీటి సదుపాయం కోసం 17 వేల రూపాయల చొప్పున 425 అంగన్వాడి కేంద్రాలలో 72.25 లక్షలు... మొత్తం 656 పనులకు గాను కేంద్ర ప్రభుత్వం1.55 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఒక్కో టాయిలెట్ నిర్మాణాన్ని మనసుపెట్టి చేస్తే మూడు రోజులలో చేయవచ్చుని... ప్రయత్నిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మంచినీటి సదుపాయం, టాయిలెట్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించి అక్టోబర్ 15 తేదే లోగా నాణ్యతతో పూర్తి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలస్యం చేసే కొద్ది మెటీరియల్ కాస్ట్ పెరగడంతో పాటు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేమన్నారు. సంబంధిత అంగన్వాడీ కేంద్రాల సిడిపిఓలు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సంప్రదించి పనుల పురోగతిపై ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటిలో కెమికల్, బ్యాక్టీరియల్ కంటామినేషన్ లేకుండా శుద్ధమైన నీటిని సరఫరా చేయాలన్నారు. టాయిలెట్ల నిర్మాణాల పనులకు సంబంధించి సంబంధిత ఎమ్మెల్యేల నోటీసులలో ఉంచి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ కింద 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాలుగు కిలోమీటర్ల సిసి డ్రైన్ల లక్ష్యానికి గాను 2.8 కిలోమీటర్ల డ్రైన్లు పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న 1.2 కిలోమీటర్ల సిసి డ్రైన్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. 200 రోజుల ప్రణాళికలో భాగంగా 9 కిలోమీటర్ల మేర సిసి డ్రైన్ల నిర్మాణాలను డిసెంబర్ రెండవ వారం నాటికి పూర్తి చేయాల్సి ఉంటుందని ఈ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జలజీవన్ మిషన్ లో ఇంటింటి కొళాయి కనెక్షన్లలో వున్న సమస్యలను అధిగమించి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈ లు అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.




## 2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించాలి.

**వెలుగోడు సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్.** 2023 ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలుసాగు చేసి నష్టపోయిన రైతులకు వెంటనే బీమా పరిహారాన్ని ప్రకటించాలని నంద్యాల రైతు సంఘం అధ్యక్షులు ఏ రాజశేఖర్, మండల రైతు సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, సిఐటియు నాయకులు మహమ్మద్ రఫీ, యాదాటి రవి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే డిటి ఆంజనేయులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు ఇవ్వాలని, 2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించాలని, సమగ్ర ఉచిత పంటల బీమా అమలు చేయాలని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, రెండు లక్షల వరకూ రైతు రుణాలు రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించొద్దని, ప్రభుత్వమే టమోటా మార్కెట్ను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని, భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్ని రకాల ఎరువులు, పురుగు మందులను రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన.

**వెలుగోడు సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు పట్టణంలో శుక్రవారం నాడు రైతు సంఘం మరియు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ వేల్పుల జైపాల్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు భరత్, స్వాతిలు మాట్లాడుతూ తాము వెలుగోడు పట్టణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్య శిబిరంలో వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించి వీరిలో పదిమందికి శుక్లాం సర్జరీకి రేఫర్ చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ఏ రాజశేఖర్, యాదాటి నాగేంద్రుడు,,ఆవాజ్ కమిటీ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, రైతు సంఘం నాయకులు తెలుగు రమణ తదితరులు పాల్గొన్నారు




## పురపాలక సంఘంలో అధికారుల బాధ్యత స్వీకరణ.

### ఎం ఈ ఈ గా గుర్రప్ప. డి ఈ ఈ గా నాగభూషణ్ రెడ్డి.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పురపాలక సంఘం కార్యాలయంలో ఏం ఈ ఈ, డి ఈ ఈ లుగా బాధ్యతలు స్వీకరించిన గుర్రప్ప నాగభూషణ్ రెడ్డి లు . సాధారణ బదిలీల్లో భాగంగా గుంత కల్లులో పనిచేస్తున్న గురప్ప యాదవ్ నంద్యాల పురపాలక సంఘం ఎం ఈ ఈ గా, ఆదోని పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న నాగభూషణ్ రెడ్డిని నంద్యాల పులుపాలక సంఘం డి ఈ ఈ నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన పురపాలక శాఖ. అందులో భాగంగా శుక్రవారం నంద్యాల పురపాలక సంఘం చైర్ పర్సన్ షేక్ మాభూన్నిషా, మున్సిపల్ కమిషనర్ టి నిరంజన్ రెడ్డిలను కలిసిన అనంతరం అధికారులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## మహిళలపై జరిగే నేరాలు సైబర్ క్రైమ్ పై అవగాహన




**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల రెండవ పట్టణ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వారి సిబ్బంది సహాయంతో నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో గల బ్యాంకు కోచింగ్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు మహిళలపై మరియు చిన్న పిల్లలపై నేరాలు జరుగుచున్న క్రమంలో వాటి భారిన పడకుండా ఉండేందుకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకుంటే వెను వెంటనే 1930కి సమాచారం అందించిన యెడల బాధితులకు సహాయం అందించబడుతుందని తెలియజేశారు. అత్యాశకు వెళ్లి సైబర్ నేరగాళ్ల చేతిలో పడవద్దని , లోన్ యాప్, బిట్ కాయిన్స్, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మీరు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే 112 నంబర్ కు కాల్ చేసి మీ వివరాలు తెలియజేసిన యెడల వెంటనే పోలీసులు మీకు రక్షణగా ఉంటారని తెలియజేశారు. నేర నియంత్రణ కొరకు పోలీసు వారు తీసుకున్నటు వంటి చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కొరకు ప్రజల యొక్క సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# కలెక్టర్ ను కలిసిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లా కలెక్టర్ గనియా రాజకుమారి ని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ పి శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో అమలు కాబోయే నూతన మద్యం విధానం గురించి కలెక్టర్ గారికి వివరించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టబోయే నవోదయం వంటి కార్యక్రమాలలో నాటుసారా డ్రగ్స్, అక్రమ మద్యం నిర్మూలన కార్యక్రమాలను గురించి వివరించారు. దానికి కలెక్టర్ స్పందిస్తూ నూతన మద్య విధానం అమలులో జిల్లా యంత్రాంగం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారన్నారు. అదేవిధంగా నవోదయం వంటి కార్యక్రమాల అమల్లోనూ పోలీసు రెవిన్యూ పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో సహకారం అందిస్తాయని డిప్యూటీ కమిషనర్ కి తెలియజేశారు. తమ వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మాకు జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలను వారు కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మా వైపు నుంచి నూతన మద్యం విధానం అమలు విషయంలో ఎక్సైజ్ శాఖకు సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బనగానపల్లె ప్రాంతంలో నటుసార తయారీ ఎక్కువగా ఉందని దాన్ని అరికట్టమని డిప్యూటీ కమిషనర్ ని కోరారు. డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ ఎన్ఫోర్స్మెంట్ ను బలోపేతం చేసి నంద్యాల జిల్లాలో నాటు సారాయిని అదేవిధంగా అక్రమ మద్యం ఎన్ డీ పీ ఎల్ ను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగా నియమించబడిన ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పత్తిపాటి



హనుమంతరావు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సాదు రవికుమార్ పాల్గొన్నారు.

## ఎరువుల దిగుమతులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ :** జిల్లాకు వచ్చినటువంటి ఎరువులను జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పరిశీలించారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్లో గ్రీన్ స్టార్, పిక్ కంపెనీలకు సంబంధించిన యూరియా, డిఏపి, 20 20 13 ఎరువులు, కోరమండల్ కు సంబంధించినటువంటి ఎరువులు, 20 20 13 ఎరువులు, 28 28 ఎరువుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ యొక్క ఎరువుల సరఫరా ఏపీ మార్కఫెడ్ కు 50 శాతం కేటాయించాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయించిన ఎరువుల సరఫరాను కంపెనీలు, వ్యవసాయ అధికారులు సరిగా సరఫరా అవుతున్నాయా లేదా అలాగే అధిక ధరలకు అమ్మకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డిబిటిలో ఎరువుల యొక్క అమ్మకాలను తప్పనిసరిగా రైతులకే అమ్మ వలసిందిగా తెలియజేశారు కంపెనీ యొక్క అధికారులు ఎరువులను మండలాల్లో ఉన్నటువంటి అవసరమ దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క ఎరువుల సరఫరాను సరైన పద్ధతిలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందులో జిల్లా వ్యవసాయ




అధికారి మురలీకృష్ణ, నంద్యాల వ్యవసాయ సాంకేతిక అధికారి కళ్యాణ్ కుమార్, స్పిక్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ శివ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో ప్రజా రిపబ్లిక్ కథనానికి స్పందన.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)** ప్రజా రిపబ్లిక్ శుక్రవారం సిబ్బంది లేక ఇబ్బందులు ప్రత్యేక కథనానికి మున్సిపాలిటీ కమిషనర్ నిరంజన్ రెడ్డి , చైర్మన్ మా బున్నిషా లు స్పందించారు. శుక్రవారం రెవెన్యూ సెక్షన్లో ఇన్చార్జి ఆర్ వో గా జిలాని భాషను, నియమించారు. ఆర్ ఐ లుగా యుగంధర్ దేవరాజులను నియమించారు.

## తొందరెందుకూ నారాయణ కథనానికి విద్యాసంస్థలకు నోటీసు.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్,):** ప్రజా రిపబ్లిక్ తొందర ఎందుకు నారాయణ ప్రత్యేక కథనానికి విద్యాశాఖలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎం ఈ ఓ బ్రహ్మం నాయక్ స్పందించారు. నారాయణ విద్యాసంస్థల సాయిబాబా నగర్ నందు గల బ్రాంచ్ కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

### మహిళను కాపాడిన హెడ్ కానిస్టేబుల్.



**మహబూబాబాద్ నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం ఉదయం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ దగ్గరలో ఒక మహిళ రైలు కింద దూకి ఆత్మహత్య చేసుకోవాలని పట్టాలపై తిరుగుచుండగా అది చూసిన మహబూబాబాద్ టౌన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ మన్సూర్ అలీ కాపాడిన సంఘటన చోటు చేసుకుంది. ఉదయం 10 గంటల సమయంలో మహబూబా బాద్, లక్ష్మిపురం కు చెందిన భూక్యా మౌనిక ,(26) అనే మహిళ వీడియో కాల్స్ లో మాట్లాడుతూ ఏడుస్తూ పట్టాలపై వెళ్తుండగా, వెంటనే పోలీస్ వారి సహాయం తో ఆమెను కాపాడినారు. ఆమె కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేసుకోవడానికి నిర్ణయం తీసుకుందని, ఆమెకు ఇద్దరు చంటి పిల్లలు వున్నారని తెలిసింది.

## కానిస్టేబుల్ విజేందర్ మృతదేహానికి నివాళులు

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహిస్తున్న విజేందర్ అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించాగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మృతుడి స్వగ్రామం వరంగల్ జిల్లా చింతనెక్కొండ లొ పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## వర్షాల వల్ల దెబ్బతిన్న గృహాలు, పశు సంపదకు నష్ట పరిహారం 37.02 లక్షలు.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ :** గత ఆగస్టు 30, 31 తేదీల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని 23 మండలాలకు సంబంధించి 92 గ్రామాలలో 332 ఇండ్లు దెబ్బతినడం, 45 మేకలు, ఒక ఎద్దు మృత్యువాత పడటం, ఒక పశు పాక దెబ్బతిన్నందున భాదితులకు నష్టపరిహార మంజూరు నిమిత్తం ప్రభుత్వం రు. 37,02,500/- లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దెబ్బతిన్న ఇంటికి రు. 10,000/- ప్రకారము 332 మంది భాదితులకు, మేక ఒక్కింటికి రూపాయలు 7,500/- ప్రకారము 45 మేకల భాదితులకు, దెబ్బతిన్న పశు పాకకు రూపాయలు 5,000/- ప్రకారము మొత్తము నష్టపరిహారము రూపాయలు 37,02,500/- ప్రభుత్వం



మంజూరు చేసి నేరుగా భాదితుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దసరా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించినఆర్య వైశ్యులు.



**రుద్రవరం, సెప్టెంబర్ 27, రిపబ్లిక్ న్యూస్** రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో శుక్రవారం దసరా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. రామడుగు కౌశి విశ్వనాథ శర్మ అధ్వర్యంలో అమ్మవారి దగ్గర ఆహ్వాన పత్రికను ఉంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, సెక్రటరీ పాలూరు వెంకట సుబ్రహ్మణ్యం, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి మొదటి పత్రికను సమర్పించి అంతరం పూజారికి అందజేశారు. అనంతరం గ్రామంలోని ఆర్యవైశ్యులకు ఇంటింటికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలలో ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ మరియు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రుద్రవరం గ్రామ, మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుబ్బనరసయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమణ, శ్రీనివాసులు, మోహన్ కృష్ణ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు, రాజు, వెంకట సురేంద్ర, నిఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పూల జాతర వచ్చేసింది..!

**తొమ్మిది రోజులు బతుకమ్మ** పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది.

ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు.

ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు



జరుపుకోనున్నారు.

ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే ఈ పూలు అన్ని కూడా ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు.

## ఆక్రమణ స్థలాలపై తగిన చర్యలు తీసుకుంటాం:

### తహసిల్దార్ శ్రీనివాసులు.



**వెలుగోడు సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్.** వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామములో బస్టాండ్ నందు 34 సర్వే నెంబర్ నందు ఆక్రమించిన స్థలాలపై తగిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ పేర్కొన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కొందరు దొంగ రిజిస్టర్ చేయించుకున్న స్థలాలను అధికారులు పరిశీలించారు. 34 సర్వేనెంబర్ నందు కొందరు ఆక్రమణదారులు బస్టాండ్ లోని నీళ్ల ట్యాంకు వద్ద మూడు సెంట్లు స్థలాన్ని ఆక్రమించుకొని బంకులను ఏర్పాటు చేసుకున్నారు. అలాగే 34 సర్వే నెంబర్లు లో చాకలి ఎల్లా సుబ్బయ్య కు చెందిన నాలుగు సెంట్లు స్థలాన్ని దొంగ రిజిస్టర్ చేయించుకున్న ఆక్రమణదారుల నుంచి బాధితులకు అప్పగించి తగిన న్యాయం చేస్తానని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఉపేంద్ర , గ్రామ రెవెన్యూ అధికారి వెంకట శివుడు, అధికారులు పాల్గొన్నారు.

## అభాగ్యురాలికి అండగా నిలిచిన స్ఫూర్తి...

### అమ్మలా అక్కున చేర్చుకున్న పద్మక్క...

**డోన్ సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):** డోన్ మండలం కోట్లవారి పల్లె ఫ్యాక్టరీ ఏరియాలో గత మూడు రోజులుగా కొంత మతిస్థిమితం లేని ఓ అభాగ్యురాలి దీన స్థితిని గుర్తించిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు స్ఫూర్తి మధు, వాల్మీకి సురేష్, పరుశరాముడు ఆ అభాగ్యురాలికి ఆహారం అందించి వివరాలు సేకరించగా ఆమె నుంచి ఎలాంటి స్పందన అందువలన ఆమెను స్థానిక పద్మావతి వృద్ధాశ్రమంలో చేర్చడం జరిగింది. అడిగిన వెంటనే ఆశ్రయం కల్పించిన ఆశ్రమ నిర్వహకురాలు పద్మక్క గారికి స్ఫూర్తి టీమ్ ధన్యవాదములు తెలుపారు. ఆహారం, నీడ, నిద్ర లేక దీనస్థితిలో ఉన్న అభాగ్యురాలిని చేరదీసి ఆశ్రమంలో చేర్చి మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి సభ్యులను స్థానిక ప్రజలు అభినందించారు.

**అభాగ్యులను చేరదీయడానికి ఈ నెంబర్కు7989474725** సంప్రదించవచ్చునని కోరారు **స్ఫూర్తి సేవా సమితి. డోన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని స్వచ్ఛంద కార్యకర్తలు**




printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com